ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5 జనగామ

బుధవారం 26 నవంబరు 2025





తీన్‌మార్

మోగిన 'పంచాయతీ' నగారా

- జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- డిసెంబరు 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- తొలి విడతకు రేపటి నుంచే నామినేషన్ల స్వీకరణ
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- ఇక పల్లెల్లో ఎన్నికల హడావుడి

జనగామ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు వేళయింది. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం నగారా మోగింది. గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. షెడ్యూల్‌ను బుధవారం లేదా గురువారాల్లో ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశముందని అందరూ భావించినా, ఒక రోజు ముందుగానే షెడ్యూల్ విడుదలైంది. గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమల్లోకి వచ్చింది.

మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

జిల్లావ్యాప్తంగా మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. 12 మండలాల పరిధిలో 280 గ్రామ పంచాయతీలు, 2,534 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలో మొదటి విడతలో డిసెంబరు 11న, రెండో విడతలో 14న, మూడో విడతలో 17న ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటి విడతలో జరిగే ఎన్నికలకు ఈనెల 27 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 29 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబరు 3 కాగా, బరిలో ఉన్న అభ్యర్థు తుది జాబితాను అదే రోజు ప్రకటిస్తారు. అలాగే రెండో విడతలో జరిగే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ఈనెల 30 నుంచి ప్రారంభమై డిసెంబరు 2 వరకు ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణ, బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను డిసెంబరు 6 ప్రకటిస్తారు. మూడో విడతలో జరిగే ఎన్నికలకు సంబంధించి డిసెంబరు 3న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై డిసెంబరు 5 వరకు ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబరు 9 కాగా అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.

మండలాల వారీగా వివరాలు..

మండడలం	సర్పంచు	వార్డు సభ్యులు
బచ్చన్నపేట	26	238
చిల్పూరు	17	168
దేవరుప్పుల	32	274
స్టేషన్‌ఘన్‌పూర్	15	146
జనగామ	21	198
కొడకండ్ల	21	190
లింగాలఘనపురం	21	196
నర్మెట్ట	17	148
పాలకుర్తి	38	336
రఘునాథపల్లి	36	320
తరిగొప్పుల	15	126
జఫర్‌ఘడ్	21	194
మొత్తం	280	2,534

అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియామావళి

పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమల్లోకి వచ్చింది. మంగళవారం నుంచి ఎన్నికల ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. కోడ్ అమలులో ఉండడంతో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలన్న సంబంధిత రిటర్నింగ్ అధికారుల అనుమతి తప్పక తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజా ప్రతినిధులు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొనే అవకాశం ఉండదు.

ఎన్నికల విడత..

- **మొదటి విడత:** చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌ఘడ్, లింగాలఘనపురం.
- **రెండో విడత:** జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట
- **మూడో విడత:** దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల.

ఆశావహుల్లో టెన్షన్

- రేపటి నుంచే తొలివిడతకు నామినేషన్ల స్వీకరణ
- అష్టమి, నవమి సెంట్‌మెంట్‌తో ఆందోళన
- అభ్యర్థుల ఖరారులో ప్రధాన పార్టీల తకరారు

8

అధికారుల పనితీరు మెరుగుపడాలి

- కష్టపడి పనిచేస్తేనే జిల్లాకు మంచి పేరు
- రాష్ట్రానికి మోడల్ జిల్లాగా తీర్చిదిద్దాలి
- 'దిశ' సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య



దిశ సమావేశంలో పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి, కలెక్టర్

జనగామ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ శాఖల అధికారుల పనితీరు మెరుగుపడాలి, కష్టపడి పనిచేస్తేనే జిల్లాకు మంచి పేరు వస్తుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ దిశ సమావేశానికి ప్రతీ ఒక్క శాఖ తరపున అధికారులు హాజరు కావాల్సిందేనన్నారు. వచ్చే మీటింగ్‌కు రైల్వే, టూరిజం, ఆర్కి యాలజీ శాఖల అధికారులు కూడా పాల్గొనేలా చూడాలని కలెక్టర్‌కు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు ఏ విధంగా ఉందన్న దానికి దిశ సమావేశమే కొలమానంగా ఉంటుందన్నారు. జిల్లాను రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా నిలిచేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇటీవల జిల్లా జాతీయ స్థాయిలో అవార్డు పొందడం హర్షనీయమన్నారు.

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి..

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని జనగామ-సూర్యాపేట మార్గంలో నెల్లుట్ల బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిడిగొండ, పెంబర్తి వైపు యూటర్న్‌లు ఏర్పాటు చేస్తే, సూర్యాపేట వైపు వెళ్లే వాహనాలకు ఇబ్బంది ఉండదన్నారు. నెల్లుట్ల బ్రిడ్జి వద్ద రోడ్డు వెడల్పు చేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. దిక్సూచి కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ కార్డులను అందించి మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సీ సెక్షన్ ఆపరేషన్లపై అసంతృప్తి

జిల్లాలో సాధారణ ప్రసవాలు, సీ-సెక్షన్(ఆపరేషన్) ప్రసవాల శాతంలో ఉన్న భారీ వ్యత్యాసం ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర అసంతృప్తి (మిగతా 8వ పేజీలో)

పార్టీలు ఫిరాయింపులో కడియం బ్రాండ్



సమావేశంలో మాట్లాడుతున్న తాటికొండ రాజయ్య

- కేంద్ర మంత్రి పదవి ఇస్తా అంటే బీజేపీలోకి వెళతారు..
- బహిష్కరణకు శ్రీహరి సిద్ధంగా ఉండాలి
- మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య

హనుమకొండ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పార్టీలు ఫిరాయించడంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బ్రాండ్ అని మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. కడియం (మిగతా 8లో...)

మద్యం షాపు గ్రామంలోనే ఏర్పాటు చేయాలి

- ఊరి చివర ఉండడంతో నష్టపోతున్న చిరువ్యాపారులు
- బ్యానర్లతో జఫర్‌గడ్ గ్రామస్థుల నిరసన



బ్రాందీ షాపులను గ్రామంలో ఏర్పాటు చేయాలంటూ నిరసన

జఫర్‌గడ్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం కేంద్రంలో వినూత్న ఘటన చోటు చేసుకుంది. మద్యం షాపును ఊరి చివర కాకుండా గ్రామంలోనే ఏర్పాటు చేయాలంటూ గ్రామస్థులు ఏకంగా నిరసనకు దిగారు. జఫర్‌గడ్ సెంటర్‌తోపాటు బ్రాందీ షాపుల ఎదుట మంగళవారం బ్యానర్లు కట్టి గ్రామస్థులు, చిరువ్యాపారులు, మద్యం ప్రియులు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మూడు బ్రాందీ షాపులను గ్రామ శివారు రెండు కిలో మీటర్ల దూరంలో నల్లబండ వద్ద ఏర్పాటు చేశారని, తద్వారా గ్రామంలో చిరువ్యాపారులు, దుకాణాదారులకు జీవనోపాధి కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మందు ప్రియులు దూరం వెళ్లలేక బెల్టుషాపులను ఆశ్రయిస్తుండడంతో ఎక్కువ మద్యం ధరలతో ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. దూరంగా ఉన్న బ్రాందీ షాపులకు వెళ్లి వస్తున్న క్రమంలో రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి డిసెంబరు నుంచి కొత్తగా ఏర్పాటు చేయబోయే బ్రాందీ షాపులను గ్రామంలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆవిష్కరణల వైపు అడుగులు

- 28, 29 తేదీల్లో బాల వైజ్ఞానిక ప్రదర్శన
- ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యంగా ముందుకు
- విద్యార్థుల నుంచి ప్రాజెక్టుల ఆహ్వానం



జనగామ కల్చరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను సాంకేతికంగా అభివృద్ధి పరుస్తూ ఆవిష్కరణల వైపు అడుగులు వేయించేందుకు జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది. ఈ మేరకు ఈనెల 28, 29 తేదీలలో బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. మంగళవారం డీఈవో, జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదేశాలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. గత సైన్స్ ఎగ్జిబిషన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మరింత ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నారు.

విద్యా సంస్థల భాగస్వామ్యంతో..

జనగామ జిల్లా పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల భాగస్వామ్యంతో 'బాల వైజ్ఞానిక ప్రదర్శన' (ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2024-25) కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జనగామలోని సాన్ మారియా హైస్కూల్‌లో వేదికను సిద్ధం చేశారు. గతంలో చేసిన వాటికన్నా భిన్నమైన కార్యక్రమాన్ని నిర్వహించి జనగామ జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు. జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేటు, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సరికొత్త శాస్త్రీయ ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆవిష్కరణ శక్తి వెలికి తీయటమే లక్ష్యంగా ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటవుతోంది.

సీనియర్ అధికారుల పర్యవేక్షణ...

బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణను సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. డీఈవో, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి ఉపేందర్, ఏఎంవో బొమ్మనబోయిన శ్రీనివాస్, జీసీడీవో, గత సైన్స్ అధికారి గౌసియాబేగం, సాన్‌మారియా పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహణకు పలు సమన్వయ కమిటీలతో పాటు కన్వీనర్లు, కో కన్వీనర్లను నియమించి తగు సలహాలు, సూచనలు అందిస్తున్నారు.

ఏడు సబ్ థీమ్స్ ..

సమర్పణలను స్వీకరించేందుకు పాఠశాలలను రెండు గ్రూపులుగా విభజించారు. జూనియర్ గ్రూప్ (6-8 తరగతులు) నుంచి ఏడు (మిగతా 8లో)

ఇన్‌స్పైర్‌ను విజయవంతం చేయాలి

-బొమ్మనబోయిన శ్రీనివాస్, ఏఎంవో, జనగామ



జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి. విద్యార్థులు, ఉపాధ్యాయులు బాల వైజ్ఞానిక ప్రదర్శనలో నిర్వాహకుల గైడ్ లైన్లను పాటించాలి. ఇన్‌స్పైర్ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రాజెక్టుల డెమో, డిస్‌ప్లే, డాక్యుమెంటేషన్ సక్రమంగా ఉండాలి. జడ్జిలు వచ్చినప్పుడు 3 నిమిషాల లోపే ప్రాజెక్టు వివరణ ఇవ్వగలగాలి.

తాలు, తేమ పేరుతో ఇబ్బంది పెట్టొద్దు..

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- రాజవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



రాజవరం ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

చిలుపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తాలు, తేమ తదితర కారణాల పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నిర్వాహకులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని రాజవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోళ్లకు సంబంధించి నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని త్వరితగతిన విక్రయించి, సన్నరకం ధాన్యానికి ప్రభుత్వమందించే రూ.500 బోనస్‌ను పొందాలని వారికి సూచించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ షీట్లతో పాటు, గన్నీ బ్యాగులను రైతులకు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎమ్మార్వై లోకేశ్, ఏఈవో గుగులోత్ వినయ్‌కుమార్, నిర్వాహకుడు కాలువ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాలతో ఆర్థికాభివృద్ధి

- స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి
- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పాలకుర్తి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : వడ్డీలేని రుణాలతో ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి కార్యాలయంలో డ్వాక్రా సంఘాలకు రూ.9.47 కోట్లు వడ్డీలేని రుణాలను పంపిణీ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు తగ్గాలంటే స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలతోపాటు, ప్రమాద బీమా లాంటివి వినియోగించుకోవాలని (మిగతా 8లో)

రాష్ట్రంలో రాక్షస పాలన

- బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వివరాలు: 8లో



మురుమూరులో ఏర్పాటు చేసిన బేస్‌క్యాంపు వద్ద సీఆర్పీఎఫ్ జవాన్‌లతో ఐజీ విక్రమ్, ములుగు ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

కర్రెగుట్టలను సురక్షిత ప్రాంతంగా చేస్తాం..

- సీఆర్పీఎఫ్ దక్షిణ విభాగం ఐజీ ఎస్‌హెచ్ టి.విక్రమ్
- మురుమూరులో సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ప్రారంభం
- కర్రెగుట్టలపై రహదారి నిర్మాణం చేపడతామని స్పష్టం

వివరాలు 7వ పేజీలో...

కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు

- బీసీలను మోసం చేసిన ప్రభుత్వం
- ఎన్నికల నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలి
- టీఆర్పీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

వివరాలు: 6లో



సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.

ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద ఈ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) M/s కోణార్క్ ఎంటర్‌ప్రైజెస్, నం. 9-10-91, దుర్గేశ్వర స్వామి టెంపుల్, వరంగల్- 506002, నం. 2) శ్రీ పెద్ది సాయినాథ్, తండ్రి పెద్ది కైలాసం, నం. 9-10-91, దుర్గేశ్వర స్వామి టెంపుల్, వరంగల్-506002, నం.3) శ్రీమతి పెద్ది స్వర్ణలత, భర్త పెద్ది సాయినాథ్, నం. 9-10-91, దుర్గేశ్వర స్వామి టెంపుల్, వరంగల్-506002 వారి నుండి 26-05-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బ్యాంకుకు రావల్సిన ఏమేని ఇతర బకాయితో కలిపి 25-05-2025 నాటికి రూ.39,04,045/-(రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల నాలుగు వేల నలభై ఐదు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే ఈ-టెండరు-సహిత- బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక: 15.75% ROI వంతున రూ.1,00,931/- మొత్తం సదుపాయం కొరకు హామీదారుగా ఉన్న మీలోని నం.2 మరియు సహ బాధ్యతాదారులుగా ఉన్న మీలోని నం.2 మరియు 3 కొరకు యజమానిగా ఉన్న మీ లోని నం. 2 ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్న మీలోని నం. 1 అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయాన్ని (FITL-ADHOC: 501912090017570) తేది. 22.09.2020 కూడా మా 170-వరంగల్ శాఖ పొడిగించిందని గమనించగలరు. 03.06.2021న NPAగా అది వర్గీకరించబడింది. వసూలు తేదీ వరకు 25.05.2025 నాటికి మిగులు బకాయి రూ.30,349/- (రూపాయలు ముప్పై వేల మూడు వందల నలభై తొమ్మిది మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు 26.05.2025 నుండి చార్జ్ చేయబడు నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ బకాయి గా ఉంది.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తి

(శ్రీ పెద్ది సాయినాథ్ తండ్రి పెద్ది కైలాసం కు చెందిన ఆస్తి)

వరంగల్, హనమ్‌కొండ, న్యూ రాయ్‌పుర వద్ద గల హనమ్‌కొండ గ్రామం లోని సర్వే నం.1253/C ద్వారా కవర్ చేయబడిన 290.00 చ.గజాలు లేదా 242.47 చ.మీటర్ల విస్తీర్ణ ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: చంద్రయ్య ఇంటి నం.3-4-316/2, పశ్చిమం: ఎస్. భారతమ్మ ఇంటి నం.3-4-315/4, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: ఎండి జావీద్ ఇంటి నం.3-4-318/1.

రిజర్వు ధర: రూ. 30,00,000/-

(రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)

ఈ-వేలం వివరాలు

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
17-12-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, J.P.N. రోడ్, వరంగల్-506002 టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, J.P.N. రోడ్, వరంగల్-506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది అక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 24.11.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287

టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



కేటీపీపీ ప్రధాన ముఖద్వారం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలి

● జాయింట్ కమిటీ చైర్మన్ సతీష్ రెడ్డి

గణపురం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యుత్ కార్మికులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ (ఏపీఎస్ఈబీ) రూల్స్ వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రధాన ముఖద్వారం ఎదుట నిర్వహించిన గేట్ మీటింగ్‌కు హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఎగ్యూలరైజ్ చేయకుండా రెండు రకాల సర్వీస్ రూల్స్‌లను ఏర్పాటు చేసిందన్నారు. కార్మికులకు 1947యాక్ట్ ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టిజన్ సంఘం యూనియన్ నాయకులు సాయిలు, చంద్రారెడ్డి, శ్రీధర్, చందన్ సింగ్, ఠాగూర్, రమేష్, శంకర్, కృష్ణ, ప్రణయ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ



మిర్చి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు

వాజేడు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ భూములలో పంట మార్పిడి చేస్తే తెగుళ్లను నివారించవచ్చని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు వాజీద్, లావణ్య అన్నారు. మంగళవారం మండలంలోని పేరూరులో రెండు శాఖల అధికారులు మిర్చి పంటలో వేరుకుళ్లు, ఎండు తెగులు వచ్చిన పంటలను పరిశీలించారు. ఈ తెగులు ఆశించిన మొక్కలు ఏ దశలోనైనా ఎండిపోతాయన్నారు. మొక్క మొదల్లో తెల్లటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుందన్నారు. వేర్లు కుళ్లిపోయి మొక్కలు క్రమక్రమంగా చచ్చిపోతాయని తెలిపారు. వీటి నివారణకు పంట మార్పిడి చేయాలన్నారు. అంతే కాకుండా ఒక లీటర్ నీటిలో మూడు గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ ద్రావణంను వేర్లు తడిచే విధంగా చేసి ఎకరానికి రెండు కిలోల ట్రైకోడెర్మా పోడిని 90 కిలోల పశువుల ఎరువును, 10 కిలోల వేప పిండిని మిశ్రమంగా చేసి చెట్ల మొదలలో చల్లుకోవాలని సూచించారు. వీరి వెంట ఏఈవో హరీష్ తదితరులు ఉన్నారు.

కొమురవెల్లి ఆలయ చైర్మన్‌గా నర్సింహారెడ్డి



నర్మెట, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవ క్షేత్రం కొమురవెల్లి మల్లి కార్జునస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా నర్మెట మండలకేంద్రానికి చెందిన గంగం నర్సింహారెడ్డిని(డీసీసీ ఉపాధ్యక్షుడు) నియమిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవం, బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కొమురవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వివేక్‌కు, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

మొగుళ్లపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇస్సిపేట ప్రాథమికోన్న త పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన ఏడవతరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, దీనికి కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బోధన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. గ్రంథాలయం నిర్వహించాలని, విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా మండలకేంద్రంలోని పల్లెప్రకృతివనంతోపాటు ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను, ఇస్సిపేటలో పొన్నాల లక్ష్మి వ్యవసాయ పొలంలో ఉపాధిహామీ పథకం కింద నాటిన కొబ్బరి మొక్కల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్డీవో బాలకృష్ణ, ఏపీవో మాధవి, టీఏరాము, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



స్వయం సహాయక సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలకేంద్రంలోని అమ్మగార్డెన్‌లో మంగళవారం మండలంలోని స్వయం సహాయక సంఘాలకు రూ.2కోట్ల48లక్షల 35,730ల చెక్కులను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, శాయంపేట మండలాల్లోని 2957 స్వయం సహాయక సంఘాలను గాను రూ.2కోట్ల48లక్షల35,730ల వడ్డీలేని రుణాలను ప్రభుత్వం నుంచి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు వడ్డీలేని రుణాలను పొంది వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు.

మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. వడ్డీలేని రుణాలతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి లభిస్తుందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెద్దపీట వేస్తుందని, మహిళలు ఈ రుణాలతో ఆర్థికంగా బలపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో బాలకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఏపీఎం రమాదేవి, ఏఎంసీ వైస్ చైర్మన్ రఫీ, మండల సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవితోపాటు వివిధ మండలాల ఏపీఎంలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

టీజీపీఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా లావణ్య

తరిగొప్పుల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జనగామ జిల్లా తరిగొప్పుల మండలం పోతారం గ్రామానికి చెందిన కొండ్ర లావణ్య నియమితులయ్యారు. టీజీపీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కూరి యాదయ్య అధ్యక్షతన హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో లావణ్యను రాష్ట్ర జాయింట్ సెక్ర టరీగా నియమిస్తూ, నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, గురుకులాల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన అధ్యక్షుడు పవన్‌కుమార్, సెక్రటరీ విజయ్‌కుమార్, గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక లారీలతో ట్రాఫిక్‌జామ్



ట్రాఫిక్‌జామ్‌తో నిలిచిపోయిన లారీలు

వెంకటాపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలుబాక గ్రామం నుంచి అబ్బాయిగూడెం గ్రామం వరకు ఇసుక లారీలు నిలిచి ఉండడంతో మంగళవారం ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకిరువైపులా లారీలను నిలపడంతో వాహనదారులు ప్రయాణించేందుకు అవస్థలు పడుతున్నారు. రోడ్డుకిరువైపులా వాహనాలు ఉండడంతో ద్విచక్రవాహన దారులు, ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక లారీలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆలయం ఆవరణలో తవ్వకాలు చేపట్టిన ప్రాంతం

నాపాక ఆలయం ఆవరణలో గుప్తనిధుల తవ్వకాలు

చిట్యాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నైన్‌పాక శివారులో గల సుప్రసిద్ధ నాపాక దేవాలయం ఆవరణలో సోమవారం రాత్రి గుప్తనిధుల కోసం దుండగులు జేసీబీ యంత్రం సహాయంతో తవ్వకాలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయం ప్రధాన అర్చకులు ప్రభాకారాచార్యులు ఆలయానికి వెళ్లగా మట్టి తవ్వకాలు, నిమ్మకాయలు కనిపించడంతో ఆలయ పాలకవర్గం, పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో ఆలయానికి చేరుకున్న పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా దుండగులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. ఘటనపై విచారణ జరుపుతున్నామని, పూర్తి వివరాలు త్వరలోనే తెలుపుతామని సీఐ మల్లేష్ తెలిపారు.

పాత ముఠా పనేనా...?

నైన్‌పాక గ్రామం పక్కనే ఉన్న వరికోల్‌పల్లి శివారు నందులబోడు గుట్టలో గతేడాది ఏప్రిల్‌లో పురాతన విగ్రహాల కోసం అదే గ్రామానికి చెందిన కొంత మంది ముఠాగా ఏర్పడి తవ్వకాలు చేపట్టారు. విషయం బయటకు తెలియడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వెంకటేశ్వరస్వామి, లక్ష్మీదేవి పురాతన విగ్రహాలు స్వాధీనం చేసుకున్నారు. కాగా సోమవారం రాత్రి గుప్త నిధుల కోసం మళ్లీ తవ్వకాలు చేపట్టడంతో పాత ముఠా సభ్యులే కారణమై ఉంటారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

సీనియర్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

● టెట్ నుంచి మినహాయింపునివ్వాలి ● టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి



సమావేశంలో మాట్లాడుతున్న రవి

జనగామ కల్చరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): సీనియర్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం అమలు, ఎన్‌సీటీఈకి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల నుంచి ప్రధానమంత్రి కార్యాలయానికి గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జనగామ లోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రవి పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 25 లక్షల మంది, రాష్ట్రంలో 45 వేల మంది ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తున్న టెట్‌ను 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపునిస్తూ విద్యాహక్కు చట్టాన్ని సవరించాలన్నారు. 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు టెట్ రాయలేదని, హఠాత్తుగా రెండేళ్లలో టెట్ పాస్ కాకపోతే ఉద్యోగానికి ఉద్వాసన పలుకుతామని చెప్పడం సమంజసం కాదన్నారు. 26 నుంచి నెలాఖరు వరకు రాష్ట్రంలోని ఎంపీలందరికీ వినతి పత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, ఆకుల శ్రీనివాసరావు, శ్రీనివాస్, కృష్ణ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, కనకయ్య, ఆగయ్య, రవీందర్, రాజమౌళి, సుధాకర్ పాల్గొన్నారు.

లక్నవరం తైబందీ ప్రకటించాలి



మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి

గోవిందరావుపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్నవరం సరస్సు తైబందీ ప్రకటించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పస్రాలో మంగళవారం తెలంగాణ రైతుసంఘం మండల కమిటీ సమావేశం తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరగగా వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈఏడాది లక్నవరం సరస్సు కింద అధిక వర్షాలతో పంట దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. గత సంవత్సరం రబీలో వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటివరకు సరస్సులో 33 ఫీట్ల నీరు ఉందని, దీంతో సుమారు 6500ఎకరాల వరకు పంటలు పండే అవకాశం ఉందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి లక్నవరం తైబందీ ఖరారు చేసి రంగాపురం, కోట, శ్రీరాంపతి కాల్వల ఆయకట్టుకు నీరందించాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు గుండు రామస్వామి, కాప కోటేశ్వర్‌రావు, సామ శ్రీనివాసరెడ్డి, క్యాతం సూర్యనారాయణ, బానోత్ మంక్తియా నాయక్, కన్నెబోజు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ చిందు యక్షగాన కళాకారుడు మృతి



రాజ సుందర్ (ఫైల్)

వెంకటాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం రాజసుందర్(80) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. ఆయన గత 40సంవత్సరాల నుంచి చిందు యక్షగాన కళారంగంలో ప్రావీణ్యం పొంది తాత, తండ్రుల నుంచి నాటకాలు, యక్షగానాలు చేయడంలో ప్రసిద్ధి. తన కలను గుర్తించి ఉమ్మడి భూపాలపల్లి జిల్లాలో జిల్లా ఉత్తమ కళాకారుడిగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి చేతుల మీదుగా అవార్డు, సన్మానం పొందారు. రాజసుందర్ తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో రేడియో, టీవీలలో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. జన్మభూమి, మూఢనమ్మకాలు, ఎయిడ్స్‌పై అవగాహన, పచ్చదనం-పరిశుభ్రత, మాఊరు-మాచెరువు కార్యక్రమాల్లో అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన కుటుంబానికి తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ నుంచి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు కోరారు.

ఆయన మృతి తీరనిలోటని, జాతిబిడ్డను కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. రాజసుందర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా చిందు హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు గజవెల్లి గణపతి, రాష్ట్ర, జిల్లా నాయకులు గణేష్, గడ్డం హరిబాబు, తిరుపతి, రమేష్, తిరుపతి, చిరంజీవి, పున్నంచందర్, శరత్, శ్రీనివాస్, నరహరి, శ్రీహరి, సింహాద్రి, తిలక్‌లు ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

చిట్యాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అందుకుతండ గ్రామానికి చెందిన గోపాల్, గద్దర్ ఇటీవల తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. కాగా సెల్‌ఫోన్లను గుర్తించి మంగళవారం సీఐ మల్లేష్ బాధితులకు అప్పగించారు. సందర్భంగా కానిస్టేబుల్ లాల్‌సింగ్‌ను అభినందించారు.



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

'వడ్డీ లేని రుణాలు' అభినందనీయం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ కల్చరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ప్రారంభించిన వడ్డీ లేని రుణాల పథకం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ మునిసిపాలిటీ కార్యాలయంలో నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాలకు చెందిన మహిళల స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.20 లక్షలు తీసుకున్న మహిళలకు కేవలం రూ.5 లక్షలకే వడ్డీలేని రుణం వర్తించడం కాకుండా ఆ పరిమితిని మహిళల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మరింతగా పెంచాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు

● ఎన్నికల నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలి

● టీఆర్పీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

జనగామ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్‌కు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలు ఎవరూ ఓటు వేయొద్దని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కోరారు. ఎన్నికల నోటిఫికేషన్‌ను నిరసిస్తూ జనగామ జిల్లాకేంద్రంలో ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారన్నారు. చేతకాని దద్దమ్మ అయిన రేవంత్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్‌కు అగ్రవర్ణాలకు ఓట్లు వేస్తే బీసీలంతా తమ తలలు తాము నరుక్కున్నట్టేనన్నారు. బీసీలను మోసం చేసిన సీఎం, మంత్రులంతా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్‌ను వెంటనే వెనక్కి తీసు కోవాలని, లేదంటే ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను బీసీలు తరిమికొడతారని హెచ్చరించారు.



వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	6880	6300
మక్కలు	1814	1521
కందులు	6360	3022
పెసళ్లు	----	----
పల్లికాయ (సూక)	5000	3500
పల్లికాయ (పచ్చిది)	6300	3890
పసుపు (కాడి)	----	----
పసుపు (గోల)	----	----
తేజ మిర్చి	----	----
తేజ మిర్చి ఏసీ	14600	9500
వండర్‌హాట్	----	----
వండర్‌హాట్ ఏసీ	19500	12000
యూఎస్341ఏసీ	17000	9000
దీపిక	----	----
సింగిల్‌పట్టి ఏసీ	----	----
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం



WANTED
★ To Teach Maths Science (I-V) Standard High School, Kashibugga, Warangal Cont: 8522077799, 8522066699, 7680873344
AJW-6664

HOUSE FOR SALE
★ Hnk, Bheemaram Satyasai Colony Road.No :5లో Triplex House with Lift సౌకర్యం గల న్యూ Triplex House అమ్మబడును. సంప్రదించండి: 9959204001, 8712293991
AJW-257203

WANTED
★ హన్మకొండచ వరంగల్, ఆరెపల్లి అయ్యప్ప గుడి దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 11,000 నుండి 15,000. సంప్రదించండి: 9000120690
AJW-257209

LEASE / RENT
★ పెట్రోల్ బంక్ కోసం (లీజ్/కొనుగోలు) భూమి కావాలి (1/2 ఎకరం) వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ నుండి కరీంనగర్ బైపాస్ రోడ్ దగ్గర ఉన్న ఏ ప్రాంతమైనా. సంప్రదించండి: 9849642213 / 9346137764
AJW-18006

WANTED
★ Wanted Spoken English Lady Teacher for 1st to 8th class Salary is negotiable. SUNRISE GRAMMAR HIGH SCHOOL, Shanthi Nagar Warangal. Cont : 9963224527
AJW-257031

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9949638376 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9949638376
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

» తేమ విషయంలో జాగ్రత్తలు పాటించాలి
» రైతులకు మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి మల్లేశం సూచన

మీ పత్తి బంగారం కావాలంటే..



వరంగల్ వ్యవసాయం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో అతివృష్టి, అనావృష్టి వల్ల ఈసారి పత్తి దిగుబడి అంతంత మాత్రమే వచ్చింది. వచ్చిన కాస్త పత్తిని నాణ్యతగా మార్కెట్‌కు తరలిస్తేనే గిట్టుబాటు ధర లభిస్తుంది. ఈ విషయంలో రైతులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా.. పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుంది. అందుకే పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చేముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మంచి ధర రావాలంటే ఏం చేయాలి అనే అంశాలపై ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి మల్లేశం కొన్ని సూచనలు చేస్తున్నారు. అవేంటో ఆయన మాటల్లోనే చూద్దాం..

చేనుపై పత్తి పూర్తిగా విచ్చుకుని ఆరిన తరువాత ఏమాత్రం తేమలేని సమయంలో పత్తిని ఏరాలి. తరువాత నీడలో ఒకటి రెండు రోజులు ఆరబెట్టాలి. పూర్తిగా ఎండలో ఆరబెట్టడం వల్ల నాణ్యత తగ్గే అవకాశం ఉంటుంది. రెండు రోజులు నీడలో ఆరబెట్టిన తరువాత బస్తాల్లో కానీ విడిగా గదిలో గానీ నిల్వ చేయడం వల్ల ఎలాంటి తేమ పెరుగదు.

చేనుపై పత్తి ఉన్న సమయంలో వర్షాలు కురిస్తే వెంటనే పత్తి తీయకుండా నాలుగు రోజులు చెట్టుమీదనే పూర్తిగా ఆరేలా చూడాలి. ఆ తరువాతే పత్తి తీయాలి.

ఎక్కువ తూకం వస్తుందని నీటిని కలిపి తీసుకురావడం వల్ల అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంటుంది. నీటిని కలుపడం వల్ల రంగు మారి నాణ్యత తగ్గిపోతుంది. ఒకటి రెండు కిలోల తూకం కోసం ఆశపడి మొత్తం పత్తిని నాశనం చేసుకోవద్దు. నాణ్యమైన పత్తిని తీసుకురావడం వల్ల మంచి ధరపొందవచ్చు.

పత్తిని ఉదయం, సాయంత్రం సమయాల్లో కాకుండా కొద్దిగా ఎండ ఉన్న సమయాల్లో తీయాలి. ఎలాంటి పత్తిని తీయాలనే విషయంలో కూలీలకు ముందుగానే సలహాలు ఇవ్వాలి. మంచి పత్తి, గుడ్డి పత్తిని వేరువేరుగా తీసేలా చూడాలి. వేరువేరుగానే మార్కెట్‌కు తీసుకురావాలి.

వివిధ రకాలైన పత్తిని కలుపరాదు. ఎందుకంటే అన్ని రకాల పత్తి గింజలు ఒకేలా ఉండవు. రంగుల్లో తేడాలుంటాయి. చూడగానే వ్యాపారులకు అనుమానం వస్తుంది. అందువల్ల ఏ రకానికి ఆ రకం మార్కెట్‌కు తీసుకువెళ్లాలి.


మల్లేశం, ఏనుమాముల మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి

తేమ శాతం ముఖ్యం..

పత్తి ఖరీదు చేసే సమయంలో తేమ శాతాన్ని ప్రధానంగా పరిగణలోకి తీసుకుంటారు. 8శాతం తేమ ఉంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లిస్తుంది. పత్తిలో తేమ శాతం తెలుసుకోవడానికి అధికారులు ప్రత్యేక పరికరాన్ని వినియోగిస్తారు. ఈ పరికరం పొడవు 18 అంగుళాలు రెండు కడ్డీలకు ఉన్న తీగల ద్వారా డిజిటల్ మీటర్‌కు అనుసంధానం చేసి ఉంటుంది. రెండు కడ్డీలు పత్తిలో గుచ్చిన సమయంలో డిజిటల్ మీటర్ పత్తిలో తేమ శాతాన్ని అంకెల రూపంలో చూపిస్తుంది.

తేమ విషయంలో కొంత సడలింపు ఇవ్వాలని రైతుల పక్షాన కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు ఇప్పటికే కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం 8 శాతం వరకు ఉంటేనే మద్దతు ధర లభిస్తోంది. దానిని 10 శాతానికి పెంచాలని కోరుతున్నారు. అదే విధంగా 8 నుంచి 12 వరకు తేమశాతం ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేస్తోంది. అలా కాకుండా 12 నుంచి 18 వరకు తేమశాతం ఉన్న పత్తిని కూడా సీసీఐ కొనుగోలు చేయాలని రైతుల పక్షాన కాటన్ అసోసియేషన్ కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది.

పత్తిలో తేమ	మద్దతు ధర
8 శాతం	రూ.8.110లు
9 శాతం	రూ.8.028లు
10 శాతం	రూ.7.947లు
11 శాతం	రూ.7.866లు
12 శాతం	రూ.7.785లు

సీసీఐ నిబంధనలు

- నాణ్యతలేని, రంగుమారిన, వర్షానికి తడిసిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయదు.
- పత్తిని సంచుల్లో కాకుండా ట్రాలీ వాహనాల్లో తీసుకురావాలి.
- పత్తి రైతులందరూ సంబంధిత (ఏపీఎంసీ)లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
- పత్తి రైతులకు చెల్లింపు నేరుగా (ఏబీపీఎస్/పీఎఫ్ఎంఎస్) ద్వారా వారి ఆధార్‌కు లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాలోకి మాత్రమే జమ చేస్తుంది.

అందువల్ల పత్తి రైతులు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌కు లింక్ చేసుకోవాలి.



కథా నాటిక పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సహృదయ ప్రతినిధులు

కాళోజీ కళాక్షేత్రంలో

రాష్ట్రస్థాయి కథానాటిక పోటీలు

జనవరి 1 నుంచి 4 వరకు ప్రదర్శన

వడ్డెపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కందాళం ఫౌండేషన్ (అమెరికా), సహృదయ వరంగల్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో జనవరి 1 నుంచి 4వ తేదీ వరకు రాష్ట్రస్థాయి కథానాటికల పోటీలను నిర్వహించనున్నట్లు సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ వరంగల్ అధ్యక్షుడు గన్నమరాజు గిరిజా మనోహర బాబు, సంస్థ ప్రతినిధులు ఆచార్య డీఎస్ఎన్ మూర్తి, ఆచార్య అప్పాజ్యోశుల సత్యనారాయణ తెలిపారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర స్థాయి కథానాటిక పోటీల కరపత్రాలు, బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2026 సంవత్సరం ప్రతిభామూర్తి జీవిత కాల సాధన పురస్కారం డాక్టర్ గుంజి వెంకటరత్నంకు, విశిష్ట సాహితీమూర్తి జీవిత కాల సాధన పురస్కారం వరంగల్‌కు చెందిన ప్రముఖ రచయిత రామా చంద్రమౌళికి, సరిలేరు నీకెవ్వరు విశిష్ట రంగస్థల పురస్కారం కోట్ల హన్మంతరావుకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు నేత్రపర్వంగా నిర్వహించే 9 నాటికలను ప్రతీ రోజు మూడు చొప్పున కాళోజీ కళాక్షేత్రంలో సాయంత్రం ప్రదర్శించనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ నంబర్లు: 98662 53646 / 99490 13448 లలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సహృదయ సంస్థ ప్రతినిధులు రామకోటేశ్వర్‌రావు, వనం లక్ష్మీకాంతరావు, ఏవీ నర్సింహారావు, కె.కృష్ణమూర్తి, న్యాలకొండ భాస్కర్‌రావు, కళా రాజేశ్వర్‌రావు, కనుకుంట్ల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

జనవరి 24 నుంచి పలు రైళ్లు రద్దు

మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులే కారణం

కాజీపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మందమర్రి రైల్వే స్టేషన్ సమీపంలో మూడో రైల్వే లైన్ నిర్మాణంతో జనవరి 24 నుంచి ఫిబ్రవరి 14 వరకు, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్ష రూట్లలో వెళ్లే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రద్దయిన రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. (67771) సిర్పూర్ టౌన్ - కరీంనగర్‌ల మధ్య మెము అప్ అండ్ డౌన్ రైలు, (17003) కాజీపేట - సిర్పూర్ కాగజ్‌నగర్‌ల మధ్య నడిచే మెము ప్యాసింజర్ అప్ అండ్ డౌన్, (17004) కాజీపేట - బల్లార్ష మధ్య నడిచే రామగిరి ప్యాసింజర్ అప్ అండ్ డౌన్, (17035) కాజీపేట -బల్లార్ష మధ్య నడిచే సిర్పూర్ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ అప్ అండ్ డౌన్ రైళ్లు రద్దు కానున్నాయి. జనవరి 24 బల్లార్షా మీదుగా ఢిల్లీ వైపు వెళ్ల మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల దారి మళ్లించి నడిపించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

నాగేంద్రుడికి నెమలి వాహనసేవ

గీసుగొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊకల్‌లో గల సుప్రసిద్ధ నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా తయారు చేయించిన నెమలి వాహనంలో ఆసీనులైన సుబ్రహ్మణ్యేశ్వస్వామి, వల్లిదేవి, దేవసేనాదేవి విగ్రహాలకు పట్టువస్త్రాలతో అలంకరించి తరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్ష, ఆలయ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.


నెమలి వాహనంలో ఆసీనులైన ఉత్సవ మూర్తులు

కర్రెగుట్టలను సురక్షిత ప్రాంతంగా చేస్తాం..

» సీఆర్పీఎఫ్ దక్షిణ విభాగం ఐజీ ఎస్‌హెచ్ టి.విక్రమ్
» మురుమూరులో సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ప్రారంభం

వాజేడు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ కగార్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. కర్రెగుట్టలను పూర్తిగా ఆధీనంలోకి తీసుకునేందుకు వాజేడు మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన మురుమూరులో సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ క్యాంపును ఏర్పాటు చేసి మంగళవారం ఆ క్యాంపును ప్రారంభించారు. సీఆర్పీఎఫ్ దక్షిణ విభాగం ఐజీ ఎస్‌హెచ్ టి.విక్రమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కర్రెగుట్ట హిల్స్‌తో సీఆర్పీఎఫ్ క్యాంపును ప్రారంభించిన ఐజీ విక్రమ్ మాట్లాడారు. కర్రెగుట్ట అడవులను సురక్షితంగా ప్రదేశంగా ఉంచేందుకు ఈ క్యాంపుల ముఖ్య ఉద్దేశమన్నారు. మురుమూరులో బేస్ క్యాంపు ఏర్పాటుతో పాటు పామునూరులో మరో క్యాంపు ఏర్పాటు చేసి కర్రెగుట్టల వరకు రహదారి నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు. కర్రెగుట్టలను అభివృద్ధి చేయడంతో ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో ఇక్కడ నివాసం ఉంటున్న ఆదివాసీలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కర్రెగుట్టలను సురక్షితం, శాంతిని నెలకొల్పి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అటవీ శాఖ, రెవెన్యూ స్థానిక పోలీసుల సహకారంతో త్వరితగతిన ఈ క్యాంపును ఏర్పాటు చేయగలిగామని ఆయన పేర్కొన్నారు.

కాగా, ఈ క్యాంపులో సుమారు 350 మంది సీఆర్పీఎఫ్ బలగాలతో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ప్రయివేటు భూమిలో ఐదేళ్ల పాటు లీజుకు తీసుకొని క్యాంపును ఏర్పాటు చేయగా ప్రస్తుతం తాత్కాలిక టెంట్లు, మరుగుదొడ్లను నిర్మించి క్యాంపు అందుబాటులోకి తీసుకువచ్చారు. త్వరలోనే పూర్తి స్థాయిలో ఈ క్యాంపును నిర్మించి సీఆర్పీఎఫ్ పూర్తి కార్యకలపాలను చేయనుంది. ఈకార్యక్రమంలో హైదరబాద్ రేంజ్ డీఐజీ అనిల్‌మింజ్, కమాండెంట్ ప్రశాంత్ శ్రీవాత్సవ్, ములుగు ఓఎస్‌డీ శివంఉపాధ్యాయ, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, సీఐ రమేష్, ఎస్సైలు సతీష్, తిరుపతిరావులు పాల్గొన్నారు.

'సానుభూతి పరుల ముద్రను తొలగించండి'

సీఆర్పీఎఫ్ క్యాంపు ప్రాంభోత్సవంలో మురుమూరు మాజీ సర్పంచ్ పూనం నరేష్ మాట్లాడారు. తమ పంచాయతీలో కొంత మంది వ్యక్తులను మావోయిస్టు సానుభూతిపరుల ముద్ర వేసి తరచూ స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారన్నారు. ప్రస్తుతం మారిన పరిస్థితుల్లో ఆ ముద్రను తొలగించాలని ఆయన ఈ సందర్భంగా ఐజీ విక్రమ్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌ను కోరారు.


బేస్ క్యాంప్ నమూనాను పరిశీలిస్తున్న ఐజీ, ఎస్పీ తదితరులు

కేంద్ర బలగాల చేతికి కర్రె గుట్టలు

మురుమూరులో సీఆర్పీఎఫ్ క్యాంపు ఏర్పాటుతో కర్రెగుట్టలను కేంద్ర బలగాల పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుందని తెలుస్తోంది. బేస్ క్యాంప్‌లో సుమారు 350 సీఆర్పీఎఫ్ జవాన్‌లు విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండగా అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్‌ల సాయంతో నిత్యం కర్రెగుట్టలపై నిఘా ఉంచనుంది. కర్రెగుట్టల్లో మిగిలిన మావోయిస్టుల కోసం కేంద్రం వేట కొనసాగిస్తుందని తెలుస్తోంది. కర్రెగుట్టలపైకి రహదారి నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకువస్తే నిత్యం జనసంచారం ఉండడంతో మావోయిస్టులు కర్రెగుట్టలో తల దాచుకునే పరిస్థితి ఉండదు. దీంతో మావోయిస్టులు లొంగి పోవడమో లేక ఇతర మార్గాలను ఎంచుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. కర్రెగుట్టల చుట్టూ సీఆర్పీఎఫ్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని ఐజీ విక్రమ్ తెలపడంతో కర్రెగుట్టలు మొత్తం సీఆర్పీఎఫ్ బలగాల చేతికి వెళ్లినట్లేనని చెప్పుకోవచ్చు. తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులను ఆనుకొని ఈ కర్రెగుట్టల ఉండగా, ఈ ఏడాది మార్చి నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో కర్రెగుట్టలను కేంద్ర బలగాలు పూర్తిగా ఆధీనంలో తీసుకొని మావోయిస్టుల ఏరివేతను ప్రారంభించాయి. దీంతో మావోయిస్టు పార్టీ కోలుకోలేని స్థితికి వెల్లడంతో మావోయిస్టు అగ్రనాయకులు లొంగిపోవడంతో పాటు సీసీ సభ్యులు ఎదురుకాల్పుల్లో హతమయ్యారు. వందల సంఖ్యలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్, మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల ముందు ఆయుధాలతో సహ లొంగిపోయారు. ఇటీవల మావోయిస్టు అగ్రనాయకుడు హిడ్మా సైతం మృతిచెందడంతో మావోయిస్టు ఉద్యమం మరింతగా నీరుగారిందని చర్చలు జరుగుతున్నాయి. తాజా వాజేడులోని మురు మూరులో సీఆర్పీఎఫ్ క్యాంపు ఏర్పాటుతో ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలపాలకు చెక్ పడనుంది.

ఈసారి ఏకగ్రీవాలు ఏ మేరకు ఉండేనో ?

» అందని రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధులు
» మొండిచేయి చూపిన గత ప్రభుత్వం
» ఎంపీలు, ఎమ్మెల్యే నుంచి రాని మరో రూ.10 లక్షలు
» నిరాశకు లోనైన గత పంచాయతీ పాలక వర్గాలు

హనుమకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. మరో 24 గంటల్లో ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల కాబోతోంది. దీంతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సమరం మొదలు కానుంది. ఈసారి కూడా ఏకగ్రీవమైన పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పుడే నజరానా ప్రకటించింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ప్రోత్సాహకంగా రూ. 10 లక్షలు ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది.

ఇంత వరకు బాగానే ఉంది. ఎన్ని పంచాయతీలు ఏకగ్రీవం అవుతాయనే విషయంలోనే అనుమానాలు తలెత్తుతున్నాయి. స్పందన ఎలా ఉంటుందన్నదే చర్చనీయాంశం అవుతోంది. ఇందుకు కారణం గత ప్రభుత్వాన్ని నమ్మి ప్రజలు ఏకగ్రీవాలు చేసుకుంటే పాలకవర్గాల కాలపరిమితి ముగిసే నాటికి ఎలాంటి నిధులు రాలేదు. ఈ ప్రోత్సాహకాలు అందనందువల్ల ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక పోయామని మాజీలు అభిప్రాయపడుతున్నారు.

మొర ఆలకించలేదు

గత పంచాయతీ ఎన్నికలు 2019 జనవరి 21,25,30 తేదీల్లో మూడు విడతలుగా జరిగాయి. పాలక వర్గాల గడువు ముగిసిన వెంటనే ఎన్నికలు జరగలేదు. పంచాయతీలు ప్రత్యేకాధికారుల పాలన కిందకు వెళ్లాయి. గత అయిదేళ్ల గ్రామ పంచాయతీల అభివృద్ధికి అనుకున్న స్థాయిలో గ్రాంట్లు విడుదల కాకపోవడంతో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. కొన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు అప్పులు తెచ్చి పనులు చేశారు. పాలక వర్గాలు స్థానిక నేతలు, ఎమ్మెల్యే ద్వారా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. కనీసం ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రోత్సాహకాలన్నా ఇప్పించాలని ప్రాధేయపడినా ఫలితం దక్కలేదు.

ప్రశాంతంగా ఎన్నికలకు...

పంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, వివాదాలక తీతంగా ప్రశాంతంగా జరిగేందుకు, ప్రజలు ఐక్యంగా ఉండి ప్రశాంత వాతావరణంలో పల్లెలను తీర్చిదిద్దుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవాలను ప్రోత్సాహకంగా ఈ నజరానాను ప్రకటించింది. గత ప్రభుత్వం కూడా ఇలాగే ఏకగ్రీవమైన పంచాయతీలకు ప్రోత్సాహకాలను ఇస్తానని వాగ్దానం చేసింది. సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా చేసుకున్న ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షలు ఇస్తానంది. పైగా నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి ఆయా ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. వెరసి రూ. 20 లక్షల నిధులులొస్తాయి. గ్రామాన్ని ఎంతకొంత అభివృద్ధి చేసుకోవచ్చునని ప్రజలు ఆశపడ్డారు. దీనితో వీరంతా ఏకమై పార్టీలను పక్కన పెట్టి ఏకగ్రీవాలకు కలిసికట్టుగా కదిలారు. ఇలా ఉమ్మడి జిల్లాలో 1,708 గ్రామ పంచాయతీల్లో 284 చోట్ల ఏకగ్రీవమయ్యాయి. ఇందుకు సంబంధించి రూ. 56 కోట్లు రావాల్సి ఉంది. కానీ పాలక వర్గాల పదవీకాలం ముగిసినా చిల్లిగవ్వ ఇవ్వలేదు. అటు ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఏకగ్రీవంగా గెలిచినవారు వాపోయారు.



వివరాలు తీసుకున్నా..

గత ప్రభుత్వం ఏకగ్రీవ ప్రోత్సాహకాలు ఇస్తానని జిల్లా పంచాయతీ అధికారుల నుంచి వివరాలను తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాల వివరాలను పంపించారు. కానీ నిధులు మాత్రం విడుదల కాలేదు. గతంలో పంచాయతీ పాలకవర్గాల సమావేశాల్లో కూడా సర్పంచ్‌లు ప్రోత్సాహకం విషయమై పలుమార్లు లేవనెత్తారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలు ప్రోత్సాహక నిధులు వస్తాయనే ఆశతో పాలకవర్గాలు అత్యవసర పనులకు తీర్మానం చేసికొని పనులను పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చే నిధుల కోసం నిరీక్షించారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు ప్రభుత్వం డబ్బులు ఇస్తే తీసుకుంటామనే భావనతో పనులు పూర్తి చేయగా మరికొందరు పనులను మధ్యలోనే నిలిపివేశారు. కొన్ని చోట్ల అసలు ఆ డబ్బులు రాకపోవడంతో ఎలాంటి పనులు చేపట్టక పోవడంతో గ్రామస్థులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవాలకు రూ. 10 లక్షలు ఇస్తానని ప్రకటిస్తున్నందునా ఈసారి అవైనా వస్తాయా ? అన్న సందేహాన్ని గ్రామీణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

చదువు కొంచెం.. పనులు ఘనం

- మినీ కల్టివేటర్, ఎలక్ట్రికల్ వాహనాల తయారీ
- పలు అవార్డులకు సీతారాంపురం వాసి ఎంపిక
- ఆదర్శంగా నిలుస్తున్న మహిపాల్‌చారి



ఎలక్ట్రికల్ కారుగా మార్చిన పాత కారు వద్ద మహిపాల్‌చారి

పరకాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తుంది నేటి యువత. పుట్టింది పల్లెటూరు, పెద్దగా చదువుకోకపోయినా ఢిల్లీ వరకు వెళ్లి రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకొని ఆదర్శంగా నిలుస్తున్నాడు మహిపాల్‌చారి. హనుమకొండ జిల్లా పరకాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కె.మహిపాల్‌చారి పదో తరగతి ఫెయిల్ అయి తల్లిదండ్రులు మందలిస్తే హనుమకొండకు వెళ్లి అలంకార్ థియేటర్ సమీపంలో ఓ మెకానిక్ వద్ద చేరాడు. మెకానిజంలో నైపుణ్యంతో అనతికాలంలోనే గడ్డిని తొలగించేందుకు మినీ కల్టివేటర్‌ను తయారు చేశాడు. అది తమకు కావాలంటూ రైతుల నుంచి ఆర్డర్లు వచ్చాయి. పది మందిని ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో కల్టివేటర్లు తయారు చేసి రైతులకు అందించేవాడు.

2015లో రాష్ట్రపతి అవార్డు

మహిపాల్‌చారి తయారు చేసిన మినీ కల్టివేటర్ రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైంది. 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి అవార్డును అందుకున్నాడు. అప్పటి నుంచి ప్రతియేటా 500లకు పైగా మినీ కల్టివేటర్లు తయారు చేస్తూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రైతులకు ఆన్‌లైన్‌లో అందిస్తున్నాడు. ఇదే కాకుండా నేషనల్ ప్రీమియర్ ఎంటర్‌షిప్ అవార్డు కూడా కేంద్ర ప్రభుత్వం 2016లో అందించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్రామీణ సృజన శక్తి వెలుగుదారుల వేదికపై ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహిపాల్‌చారికి సంబంధించిన సృతజనాత్మకతో ప్రతిబింబించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పాత వాటిని ఎలక్ట్రికల్ వాహనాలుగా తయారీ

ఇటీవల ప్రజలు ఎక్కువగా ఎలక్ట్రికల్ వాహనాలపై మక్కువ చూపడంతో బోర్‌కు వచ్చిన వాహనాలతో పాటు మూలన పడ్డ వాహనాలకు ఎలక్ట్రికల్ వాహనాలుగా మార్చుతున్నాడు. నాలుగు గంటలు చార్జింగ్ చేస్తే 60 నుంచి 100 కిలోమీటర్ల వరకు వెళ్లే బైక్‌ను తయారు చేశాడు. ఇందుకు రూ. 35 వేలు ఖర్చవుతుందని, ఎవరికైనా కావాలంటే పాత వాహనాలను ఎలక్ట్రికల్ వాహనాలుగా తయారు చేసి ఇస్తానని మహిపాల్‌చారి పేర్కొన్నారు. అలాగే కారుకు 4 గంటల చార్జింగ్‌తో 70 నుంచి 250 కి.మీ. వరకు ప్రయాణించేలా రూ. 1 లక్షా 50 వేల ఖర్చుతో అందజేస్తున్నారు. గ్రామీణ యువకుడు ఇలా ప్రజలకు అవసరమయ్యే వస్తువులను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.



అవార్డు అందుకుంటున్న మహిపాల్‌చారి



ఏజెన్సీలో మంచు దుప్పటి



ఇబ్బందులు పడిన వాహనదారులు

ఏజెన్సీ కొత్తగూడ మండలంలో మంగళవారం ఉదయం మంచు దుప్పటి కప్పింది. మంచుతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లో మంచు కప్పడంతో ప్రజలు ఆహ్లాదానికి గురయ్యారు.

- కొత్తగూడ (ఆంధ్రజ్యోతి)

పార్టీలు ఫిరాయింపులో కడియం బ్రాండ్: రాజయ్య

(5వ పేజీ తరువాయి)

శీహరి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడని, కనీసం నైతిక విలువలు లేకుండా పూటకోమాట మాట్లాడి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని రాజయ్య విమర్శించారు. కడియం శ్రీహరికి దమ్ముంటే ఘన్‌పూర్‌లో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఎంపీ కడియం కావ్యకు కేంద్ర మంత్రి పదవి ఇస్తా అంటే, కడియం శ్రీహరి బీజేపీలోకి జంపు జిలానీ అవుతాడన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలో పచ్చటి కాపురంలో చిచ్చుపెట్టే రకం కడియం అని అన్నారు.

శ్రీహరి రాజీనామా చెయ్యకుంటే వేటు తప్పదని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆయన పదవి బర్తరఫ్ కావడం ఖాయమని రాజయ్య జోస్యం చెప్పారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దళితుల మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, అలా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తేలేదని రాజయ్య హెచ్చరించారు. నాయిని దందాలు, సెటిల్‌మెంట్స్, కబ్జా, అక్రమాస్తుల గురించి తాను మాట్లాడలేదన్నారు. వరంగల్ నగరంలో నిర్మిస్తున్న 24 అంతస్థుల ఆస్పత్రి నిర్మాణం పనులపై సమీక్ష నిర్వహించాలని మాట్లాడితే అవమానకరంగా మాట్లాడారని అన్నారు. దళితులతో గోక్కోవడం సరికాదని, డప్పు దండోరా దరువు వేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, రాజేందర్‌రెడ్డి అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని రాజయ్య హెచ్చరించారు.

అధికారుల పనితీరు మెరుగుపడాలి: ఎంపీ కావ్య

(5వ పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు40శాతం జరుగుతుండగా ఆపరేషన్లు 60శాతం జరగడం ఏంటని డీఎంహెచ్‌వో, డీసీహెచ్ఎస్, సూపరింటెండెం ట్‌ను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు పేదలే ఎక్కువగా వస్తారని, వారికి నచ్చజెప్పాల్సింది పోయి సీ-సెక్షన్ ఆపరేషన్లు చేస్తారా అంటూ మండిపడ్డారు. జిల్లాలో 15 మంది గైనకాలజీ డాక్టర్లు ఉన్నప్పటికీ సాధా రణ ప్రసవాలను పెంచడంలో ఎలాంటి ప్రయత్నం కనిపించ డం లేదన్నారు. వైద్య రంగంలో చాలా టెక్నాలజీ పెరిగిం దని, పెరిగిన టెక్నాలజీ పేషెంట్లకు కాకుండా డాక్టర్లకు ఉపయోగపడుతుందని విమర్శించారు. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల శాతాన్ని, సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచా లని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పింకే శ్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్ (రెవె న్యూ) బెన్షాలోమ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాలతో ఆర్థికాభివృద్ధి : యశస్వినిరెడ్డి

(5వ పేజీ తరువాయి)

సూచించారు. డ్వాక్రా సభ్యులు మరణిస్తే ప్రమాద బీమా రూ.10 లక్షలు వర్తిస్తుందన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు లాంటి పథ కాలను సభ్యులు సద్వినియోగం చేసుకుంటే కోటీశ్వరులవుతార న్నారు. అర్హులం దరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తా నన్నారు. నియోజకవర్గానికి 7 వేల ఇం డ్లు మంజూర వుతాయని వెల్లడించారు. నియోజకవర్గాన్ని రూ.2వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లకు రూ. వెయ్యి కోట్లు, కొడకండ్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్, దేవరుప్పుల విద్యుత్ సబ్‌స్టేషన్, రాయపర్తిలో గోదాం నిర్మాణాలు, పాలకుర్తిలో మినీ స్టేడియం, తొర్రూరులో 100 పడకలు, పాలకుర్తిలో 50 పడకల ఆస్పత్రుల నిర్మాణాలకు వెచ్చించినట్లు తెలిపారు. అనంతరం ఇందిరామహిళా శక్తి వనితటీ స్టాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ వసంత, ఏపీడీ నూరొద్దిన్, తహసీల్దార్ సరస్వతీ, ఎంపీడీవో వేదవతి, ఏపీఎం చంద్రశేఖర్, ఎంకటేశ్వర్లు ఉన్నారు.

ఆశావహుల్లో టెన్షన్

- రేపటి నుంచే తొలివిడతకు నామినేషన్ల స్వీకరణ
- అష్టమి సెంట్‌మెంట్‌తో ఆందోళన
- అభ్యర్థుల ఖరారులో పార్టీల తకరారు

లింగాలఘణపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది. జిల్లాలో మూడువిడతల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాలు చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌ఘడ్, లింగాలఘణపురం మండలాల్లో మొదటి విడతలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదు మండలాలకు చెందిన అభ్యర్థులు ఈనెల 27, 28, 29 తేదీల్లో నామినేషన్లను దాఖలు చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం గడువు విధించింది. అత్యధిక గ్రామాల్లో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉండటం నామినేషన్ దాఖలుకు కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటంతో ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. అయితే 28 తేదీ అష్టమి, 29న నవమి ఈ రెండు రోజులు శుభసూచకం కాదనే సెంటిమెంట్ చాలా మందిలో సాధారణంగా ఉంటుంది. దీంతో మొదటి విడత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్ దాఖలుకు శుభముహూర్తం కేవలం 27వ తేదీ ఒక్కటే మిగిలి ఉండటంతో ఉత్కంఠత నెలకొంది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి ఆశావహుల సంఖ్య ఒక్కో పంచాయతీ నుంచి ఐదారుగురు ఉండడంతో వాళ్లను బుజ్జగించడం మండలశాఖతో పాటుగా నియోజకవర్గ ఇంచార్జీలకు తలనొప్పిగా మారిపోతోంది. నామినేషన్ల దాఖలు ప్రక్రియకు అష్టమి, నవమి దాకా వేచి ఉండకుండా అభ్యర్థులను ఎంపిక చేయాలని అధిష్టానాన్ని ఆశావహులు కోరుతున్నారు.

ఆవిష్కరణల వైపు అడుగులు



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న సైన్స్ అధికారి ఉపేందర్

(5వ పేజీ తరువాయి)

ప్రాజెక్టులు, సీనియర్ గ్రూప్ (9 నుంచి ఇంటర్మీడియట్) నుంచి ఏడు ప్రాజెక్టులు తయారు చేసి కార్యక్రమంలో సమర్పించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లను అధికారులు ఆదేశించారు. ఉపాధ్యాయులు నూతన బోధన- అభ్యసన పదార్థాలు, టీచర్ ట్రైనీలు సృజనాత్మక నమూనాలు ఆవిష్కరించనున్నారు. 'వీక్షిత్, ఆత్మనిర్భర్ భారత్ కోసం స్టెమ్' థీమ్ లక్ష్యంగా విద్యార్థుల కొరకు ఏడు సబ్ థీమ్స్‌ను అందిస్తున్నారు. ఈ థీమ్స్‌లో సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ - ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు, గ్రీన్ ఎనర్జీ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, వినోద గణిత నమూనాలు, ఆరోగ్యం - పరిశుభ్రత, నీటి సంరక్షణ, నిర్వహణ ఉన్నాయి.

ఆర్‌బీవీవీ వైపు ముందడుగు..

నూతన విద్యా విధానం (ఎన్ఈపీ-2020) ప్రకారం ఎన్‌సీఈఆర్‌టీ జాతీయ ప్రదర్శనను 'రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన' (ఆర్‌బీవీపీ) గా నిర్వహిస్తోంది ఈ జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ జాతీయ ఆర్‌బీవీపీ కోసం మొదటి దశ ఎంపికగా జరుగనుంది.

సౌకర్యాలు కల్పించాలి..

బాల వైజ్ఞానిక ప్రదర్శనలో సౌకర్యాల కొరత లేకుండా చూడాలని అధికారులు సమన్వయ కమిటీలను ఆదేశించారు. విద్యార్థులకు, వీక్షణకు ఎలాంటి అసౌకర్యం కలగరాదని, అన్ని కమిటీలు సమన్వయంతో పని చేయాలని కోరారు. తాగునీటి స్టేషన్లు, విశ్రాంతి ప్రాంతాలు, టోకెన్ వ్యవస్థ, క్యూలైన్స్ సమర్థంగా నిర్వహించాలని, విద్యార్థుల భోజన, పానీయ ఏర్పాట్లు పరిశుభ్రంగా, సమయానుకూలంగా ఉండాలని సూచించారు. ప్రదర్శన ప్రాంతాల్లో స్పష్టమైన సైన్ బోర్డులు, వలంటీర్లు, గైడెన్స్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

జిల్లాలో 650 పాఠశాలలు ..

జనగామ జిల్లాలో 501 ప్రభుత్వ పాఠశాలలు, 9 ఎయిడెడ్ పాఠశాలలు, 12 కేజీబీవీలు, 6 బీసీ గురుకులాలు, 87 ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు, 4 ప్రైవేట్ అన్ ఎయిడెడ్ సీబీఎస్ఈ పాఠశాలలు, 7 రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు, 8 మోడల్ స్కూళ్లు, 3 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, 1 రెసిడెన్షియల్ పాఠశాల, 5 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, 3 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, 2 సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు, 1 బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, 1 అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌తో కలిపి 650 పాఠశాలలు ఉన్నాయి.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

బచ్చన్నపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేపడితే చర్యలు తప్పవని తహసీల్దార్ రామానుజాచారి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని అంజయ్యనగర్‌లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం జరుగుతుందన్న సమాచారంతో ఎంఆర్ఐ వంశీ కృష్ణ, రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా పనులు జరిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా సువర్ణ పుష్పార్చన



పూజలు చేస్తున్న భక్తులు

చిలుపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : అష్టదళ పాదపద్మారాధన పూజను పురస్కరించుకుని చిలుపూర్‌గుట్ట బుగులు వేంకన్న ఆలయంలో మంగళవారం సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. వేద పండితులు రవిశర్మ, రంగాచార్యులు వేదమంత్రాల నడుమ దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న పట్టువస్త్రాలు సమర్పించారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

కొడకండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని గ్రామాల ఇన్‌చార్జి సిందే రామోజీ రావు, దికొండ వెంకటేశ్వర్లు రావు, దేశగాని సతీష్, పేరం రాము అన్నారు. మంగళవారం బోడోనికుంట తండా, రామవరం, రామేశ్వరం తండా, మొండ్రాయి, మైదం చెరువు తండాలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయలనుకునే ఆశావాహుల పేర్లను నమోదు చేసుకున్నారు.

ఇప్పగూడెంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో ఇప్పగూడెంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకులు గొడుగు రాజయ్య, కత్తుల కట్టయ్యలు అన్నారు. గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎంపిక కోసం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మందపురం ఎల్లాగౌడ్, మందపురం అనిల్‌గౌడ్, మంద రాజు, పల్లె రవీందర్, దైద ఎలిషన్, లింగనబోయిన శ్రీనివాస్, ఆరుట్ల సందీప్ రెడ్డి, యాదగిరి, దాసరి రాజు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వందేమాతరం ర్యాలీ



స్టేషన్‌ఘన్‌పూర్‌లో వందేమాతరం ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, బీజేపీ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): దేశ ప్రజలు వందేమాతరం గేయానికి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు శివు నిపల్లి పట్టణం వివేకానంద చౌరస్తా నుంచి స్టేషన్ ఘన్‌పూర్ బస్టాండ్ వరకు వందేమాతరం నినాదాలతో ర్యాలీగా సాగారు. అనంతరం సామూహిక వందేమాతరం ఆలపించారు.

▸ స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శివునిపల్లిలోని రైల్వేస్టేషన్ నుంచి మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున సామూహిక వందేమాతరం గీతలాపన చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు సట్ల వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నాగపూరి రాజమౌళిగౌడ్, జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, ఐలోని అంజిరెడ్డి, ఇనుగాల యుగందర్ రెడ్డి, బూర్ల విష్ణుమూర్తి, రమేష్, కొలనుపాక శరత్, నాగేష్‌గౌడ్, తాళ్లపల్లి కిశోర్, గంటె ఉపేందర్, మంద రాజేష్ రెడ్డి, చట్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి

రాష్ట్రంలో రాక్షస పాలన: ఎర్రబెల్లి

కొడకండ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, బీసీలను నిలువునా మోసం చేసిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. మంగళవారం కొడకండ్ల మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎర్రబెల్లి హాజరై మాట్లాడుతూ రాష్ట్రం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతు రాజుగా బతికితే, నేడు అరిగోస పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు మోసపూరితమైన పథకమన్నారు. కార్యక్రమంలో నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, సిందే రామోజీ రావు, గాంధీ నాయక్, పేరం రాము, దికొండ వేంకటేశ్వర్లు రావు పాల్గొన్నారు.

ఆలయానికి ముస్లిం విరాళం



విరాళం అందిస్తున్న షర్ఫొద్దీన్

బచ్చన్నపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాంచంద్రాపూర్‌లో నిర్మిస్తున్న శివ సీతారామాంజనేయ ఆలయానికి ఆర్టీసీ డ్రైవర్‌గా ఎండీ షర్ఫొద్దీన్-సుల్తాన దంపతులు మంగళవారం రూ.50,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా షర్ఫొద్దీన్ కుటుంబాన్ని అభినందించారు. కార్యక్రమంలో కొడవటూరు సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, నాయకులు నాచగోని సిద్దులు, బండపల్లి శంకరయ్యగౌడ్, బక్కెర సిద్దయ్య, నర్మెట చంద్రమౌళి, సుంకె కనకయ్య, నర్మెట ఆంజనేయులు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రౌడీ షీటర్ల బైండోవర్



రౌడీషీటర్లను బైండోవర్ చేస్తున్న పోలీసులు

బచ్చన్నపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 మంది రౌడీ షీటర్లను తహసీల్దార్ రామానుజాచారి ఎదుట బైండోవర్ చేసినట్టు ఎస్ఐ అబ్దుల్ హమీద్ మంగళవారం తెలిపారు. ఎన్నికల వేళ ఎలాంటి ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అనంతరం ఒక్కొక్కరికి లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

ప్రభుత్వ గ్యారెంటీ లే ఆయుధం

కొడకండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఆయుధాలుగా స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యనాయకుల ఎన్నికల సన్నాహక సమావేశంలో సురేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల పార్టీ సభ్యులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న గౌసియాబేగం

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పాఠశాల దశలోనే సమాజ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని డీసీడీవో గౌసియాబేగం సూచించారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ కేజీబీవీలో కేయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఏఎంవో బి.శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడంతో పాటు సమాజ చైతన్య కార్యక్రమాలు, కార్యక్రమంలో ఏఎంవో బి.శ్రీనివాస్, కేయూ ఎన్ఎస్ఎస్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు అట్ల రాజు, ఎస్ఓ జి.రజిత, ప్రోగ్రాం కన్వీనర్ వి.కృష్ణవేణి పాల్గొన్నారు.

రూ.25లక్షలతో రోడ్ల అభివృద్ధి



తిమ్మంపేట రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

జఫర్‌గడ్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తిమ్మంపేటలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీహరి రూ.25లక్షల సీడీఎఫ్, సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేశారని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నూకల అయిలయ్య, మాజీ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంద మల్లేశ్ తెలిపారు. మంగళవారం తిమ్మంపేట, షాపల్లి, తదితర గ్రామాల్లో సీడీఎఫ్, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులచే సీసీ రోడ్ల నిర్మాణాలను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. తిమ్మంపేటలో పనులను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం, ఎమ్మెల్యే శ్రీహరి కృషి చేస్తున్నారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శేఖర్, మల్లం రాజమౌళి, వసంత, రత్నం, కుంభోజు శ్రీనివాస్, మారపాక రవి, మండల రాకేశ్, తాళ్లపల్లి సుభాష్ గౌడ్ పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఇబ్రామ్ శేఖర్

జనగామ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈమేరకు జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

అక్కపల్లిగూడెంలో చీరల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ అక్కపల్లిగూడెంలో మంగళవారం నిర్వహించారు. గ్రామ సెక్రటరీ భరత అవినాష్ ఆధ్వర్యంలో చీరలను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు యార కొమురెల్లి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

బీఆర్ఎస్ అభివృద్ధిని వివరించాలి

జనగామ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రతీ కార్యకర్త బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గడపగడపకూ వెళ్లి వివరించాలని బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మేకల రాంప్రసాద్, మారబోయిన పాండు, ఉల్లెంగుల సందీప్, బైరగోని యాదగిరి, బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ వివరించారు. మండలంలోని ఆయా క్లస్టర్లలో మంగళవారం సమావేశాలు నిర్వహించారు. చీటకోడూరులో జరిగిన సమావేశంలో చీటకోడూరు, చౌడారం, మరిగడి గ్రామాల కార్యకర్తలు పాల్గొనగా ఇన్‌చార్జ్‌లు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎలబోయిన కొమురయ్య, మారబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో విద్యార్థి ప్రతిభ



సంతోష్

స్టేషన్‌ఘన్‌పూర్‌టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): శివునిపల్లి పట్టణ హైస్కూల్ విద్యార్థి భూక్య సంతోష్ కబడ్డీ క్రీడలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. పాఠశాల 10వ తరగతి విద్యార్థి సంతోష్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఐటీడీఏ ఏటూర్ నాగారంలో నిర్వహించిన కబడ్డీ టోర్నీలో సత్తా చాటాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఎంపికైన సంతోష్‌ను కాంప్లెక్స్ హెచ్ఎం కె.రమేశ్, పీడీ కొండ రవి, అభినందించారు.

అనాథ పిల్లలకు 'సెయింట్' విరాళం



విరాళాన్ని అందిస్తున్న హెచ్‌ఎం మరియ జోసెఫ్

జనగామ కల్చరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జనగామలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల అనాథ పిల్లలకు విరాళం అందించి దాతృత్వాన్ని చాటుకుంది. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు వస్తువులను కొనుగోలు చేయగా వచ్చిన రూ. 1,12,217 నగదును అనాథ పిల్లలు ఉండే కరుణాలయ ఆశ్రమానికి అందజేశారు. ఆశ్రమ నిర్వాహకులు ఫాదర్ అలెక్స్‌కు హెచ్ఎం ఎస్.మరియ జోసెఫ్ విరాళాన్ని అందించారు.

గ్రామాభివృద్ధికి భారీగా నిధులు



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీధర్‌రావు

చిలుపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పల్లగుట్ట గ్రామ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీహరి పెద్దఎత్తున నిధులు కేటాయించడం ఆనందంగా ఉందని చిలుపూర్ గుట్ట దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ సీసీరోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, హెల్త్ సబ్‌సెంటర్ తదితర నిర్మాణాల కోసం రూ.1.90కోట్ల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేశాడన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజుగౌడ్, డైరెక్టర్ రత్నాకర్‌రెడ్డి, దార రాజు, ఎనగందుల నరసింహారెడ్డి, ఇసురం కృష్ణ, ఐ.మనోజ్, దార అశోక్‌పాల్, మాజీ ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి నిధులివ్వాలి



మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకటమల్లయ్య

జఫర్‌గడ్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను మంగళవారం షాపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా అందకపోవడంతో బాధిత కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. 28, 29, 30వ తేదీల్లో సూర్యాపేటలో నిర్వహించే కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు తాళ్లపల్లి సుభాష్‌గౌడ్, శ్రీను, బూరుగు కొమురయ్య, టి.సురేశ్, వెంకన్న, కొమురయ్య, మాచర్ల రమేశ్, పులి శ్రీను పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నిక



రవీందర్ అధ్యక్షుడు

నర్మెట, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): నర్మెట విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నక్కల రవీందర్, డైరక్టర్లులుగా జంగిటి అంజయ్య, కోడెల నాగరాజు, చెవుల రాజు, కన్నెబోయిన రామకృష్ణ, దన్నారపు వీరన్న, పడిగెల రాజయ్య, శివరాత్రి రవి, నర్సింహులు, భూక్య తిరుపతినాయక్ ఎన్నికయ్యారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : జనగామ
Jangaon ACO - 9985425870,
Jangaon - 1 SR - 9963609296,
St. Ghanpur - SR - 9652383080,
ACM - 9985411664